మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 21 జూన్ 2024 పేజీలు 8

## రైస్ మిల్లులో బియ్యాన్ని పరిశీలించిన సివిల్ సప్లై అధికారులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని తర్నికల్ రోడ్డులో ఉన్న శ్రీ ఎస్ వి ఆర్ రైస్ మిల్లులో గురువారం సివిల్ సప్లై జిల్లా ఇన్చార్జ్ అధికారి స్వామి కుమార్, ఎస్సై మాధవరెడ్డి తో కలసి బియ్యాన్ని పరిశీలించి శాంపిల్ సేకరించారు. ఈ సందర్భంగా స్వామి కుమార్ మాట్లాడుతూ రైస్ మిల్ వద్ద లోడ్ చేసిన బియ్యం బస్తాలకు కొన్నింటికి టాగ్స్ లేకపోవడంతో బియ్యం లోడును మిల్లు వద్ద నిలిపివేసి తమకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు, ట్యాగులు ఉన్న బియ్యాన్ని, ట్యాగులు లేని బియ్యాన్ని పరిశీలించడం జరిగిందని స్వామి కుమార్ వెల్లడించారు, రిపోర్టు అనంతరం ఉన్నతాధికారులకు నివేదించి తదుపరి చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్చార్జి సివిల్ సప్లై అధికారి స్వామి కుమార్ పేర్కొన్నారు, 145 క్వింటాళ్ల బియ్యాన్ని సమీపంలో ఉన్న ఓ రైస్ మిల్లులో నిల్వ చేయడం జరిగిందని తెలిపారు, ఆయన వెంట డిటి రవికుమార్ తదితరులు ఉన్నారు.

# నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**- రక్త హీనత నివారణకు కృషి చేయాలి : ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) తినిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.... పిల్లలు మట్టిలో ఆడడం, ఆ తర్వాత నేరుగా తినడం వల్ల శరీరంలో నులిపురుగులు తయారవుతాయని వివరించారు. ఈ పురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల పిల్లలు భుజించిన ఆహారం ఒంటికి పట్టకపోవడం, సరైన ఎదుగుదల ఉండకపోవడం, తరచూ అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ఒకటి నుండి పంతొమ్మిది సంవత్సరాల వయస్సు గల పిల్లలకు గురువారం అల్బెండజోల్ మాత్రలు తప్పకుండా తినిపించాలని సూచించారు. గురువారం ఎవరైనా మాత్ర తినకుండా మిగిలిపోయిన వారికి జూన్ 27వ తేదీన ఇంటింటికీ తిరిగి మాత్రలు తినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. పరిశుభ్రత పాటించడం ద్వారా మలేరియా సహా అనేక రోగాలను దరి చేరనియకుండా రక్షించుకోవచ్చని సూచించారు. ప్రతి ఒక్క చిన్నారికి నులిపురుగుల మాత్రలు వేసి రక్త హీనత నివారణకు కృషి చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం, నీటి పారుదల, విద్యుత్ రంగాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తాను ఇచ్చిన మాటకు కట్టుబడి పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా అన్నారు. ప్రధానంగా బాలికల ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్టపాకుల మహేష్, జిల్లా వైద్యరోగ్య శాఖ అధికారి జయ చంద్ర మోహన్, జిల్లా ఉప వైద్యధికారి శ్రీనివాసులు, మునిసిపల్ కమీషనర్, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ నిర్ణీత గడువులోగా ఇవ్వకుంటే మిల్లర్లపై కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** వానాకాలం, యాసంగి 2022 - 23 సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ ను(సీఎంఆర్) ఈనెల 26వ తేదీ గడువులోగా అందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రైస్ మిల్లర్లకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్, సీతారామారావుతో కలిసి సివిల్ సప్లైస్ అధికారులు, రైస్ మిల్లర్లతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గత వానాకాలం, యాసంగి (2022 - 23 ) కి సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ బకాయిలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ%ొ% ఈనెల 26వ తేదీలోగా రైస్ మిల్లర్లు బియ్యం ఎఫ్ సి ఐ కి పంపాలని, ధాన్యం నిలువలను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. 2022-23 వానాకాలం కు సంబందించి 93268 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ కు గానూ నేటికి 75853 మెట్రిక్ టన్నుల బియ్యం సిఎంఆర్ ప్రభుత్వానికి చెల్లించగా ఇంకను 17415 మెట్రిక్ టన్నుల బియ్యం చెల్లించవలసి ఉందన్నారు. అదేవిధంగా 2023-24 వానాకాలం కు సంబందించి 49048 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ గానూ నేటికి 7192 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ ప్రభుత్వానికి చెల్లించగా ఇంకను 41,856 మెట్రిక్ టన్నుల బియ్యం చెల్లించవలసి ఉన్నదని, నిర్ణీత గడువులోగా బియ్యాన్ని అందించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. మిల్లర్లతో రేపు మరల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్ బియ్యం సేల్ సప్లై మేనేజర్ బాలరాజు, రైస్ మిల్లర్లు సమావేశములో పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలను సందర్శించిన నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి





**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితతో కలిసి నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లురవి పనులను పరిశీలించి, అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనుల పురోగతిపై మిగులు పనులకు, ఇంకా కళాశాలకు కావాలసిన మిగులు పనులకు కావాలసిన నిధుల పట్ల పూర్తి వివరాలు ఎంపి దృష్టికి తెలిపారు. ఈ సంవత్సరం నుంచే ప్రారంభమవుతుందని మొదటి విడతగా ఎంబిబిఎస్ విద్యను అభ్యసించడానికి గాను 50 సీట్లు కేటాయించినట్లు అధికారులు ఎంపి మల్లు రవి, జెడ్పి చైర్ పర్సన్ సరిత కు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌహాన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్,జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి, గంజిపేట్ శంకర్, ఇసాక్ తదితరులు ఉన్నారు.

# పార్టి మారను.. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి క్లారిటీ



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు గత కొంతకాలంగా జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదు అని ఎట్టి పరిస్థితుల్లో పార్టీ మారే ప్రసక్తే లేదు అని టిఆర్‌యస్ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. అధికార కాంగ్రెస్ పార్టీలో తాను చేరుతున్నట్లు జరుగుతున్న ప్రచారం ఒట్టిదే అన్నారు. టిఆర్‌యస్ నుండి గెలుపొందిన తాను ఇక్కడి ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తాను అన్నారు. ఈ మేరకు ఆయన తన అనుచరులకు భరోసా కల్పించినట్లు చెప్పుతున్నారు. గద్వాల అభివృద్ధి విషయంలో మాత్రం పార్టీలకు అతీథంగా అందిరిని కలుపుకొని పోతాను అని అన్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించడంతో నడిగడ్డ ప్రజల్లో ఉత్కంఠతకు తెరపడింది.

# జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జానకి ధరావత్

**- ప్రజల భద్రత రక్షణ ప్రధాన లక్ష్యం - జిల్లా ఎస్పీ జానకి ధరావత్**



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జానకి ధరావత్ తెలియజేసారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా గానియమించబడిన జానకి ధరావత్, గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బదిలీపై వెళ్లిన హర్షవర్ధన్, నుండి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పావని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా, విద్వేషాలను రెచ్చగోట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలియజేసారు.

## కలెక్టర్‌ను కలిసిన జర్నలిస్టులు





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్ విజయేంద్రను గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆమెను కలిసి బొకె అందజేశారు. టిడబ్లుజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు బండి విజయ్ కుమార్ అధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసిన జర్నలిస్టులు స్థానికంగా ఉన్న సమస్యలను వివరించారు. ముఖ్యంగా డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అర్హులందరికి ఇవ్వాలని కోరారు. గత టిఆర్‌యస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ జర్నలిస్టుల పేరిట ఇష్టం వచ్చిన వారికి డబుల్‌బెడ్‌రూంలు ఇచ్చి జర్నలిస్టులను మోసం చేశారు అని ఈ విషయంలో సమగ్ర విచార జరిపి చర్యలు తీసుకోవలని కోరారు. అంతకుముందు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలని కోరుతు వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టిడబ్లుజెఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఉమా మహేశ్వర్ రావు, రాష్ట్ర నాయకులు యం.డి. రఫీ, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు గండిటి నర్సింహులు, కార్యదర్శి యం. గోపాల్, ఉమ్మడి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియ అధ్యక్షుడు పసుపుల శ్రీనివాస్, కార్యదర్శి మెట్టుకాడి ప్రభాకర్, జిల్లా సహాయ కార్యదర్శి రామకృష్ణ, నాయకులు అరగిద్ద అనిల్ కుమార్, రామకృష్ణారెడ్డి, మైపాల్ రెడ్డి, నర్సింహా, వెంకటేష్, హన్మంతు, రవి, లెనిన్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేఘారెడ్డి వ్యక్తిగత కార్యదర్శిగా శ్రీనివాస్ గౌడ్



**పెద్దమందడి, మేజర్ న్యూస్:** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వ్యక్తిగత కార్య దర్శిగా మంగంపల్లి గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి బి.శ్రీనివాస్ గౌడ్ ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నియమించారు. శ్రీనివాస్ గౌడ్ పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన వ్యక్తి. గత 5 సంవత్సరాల క్రితం పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగంలో చేరిన శ్రీనివాస్ గౌడ్ చిలకటోనిపల్లిలో గత 3 సంవత్సరాల పాటు పని చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యే స్వంత గ్రామమైన మంగంపల్లి పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి తన వ్యక్తిగత కార్యదర్శిగా శ్రీనివాస్ గౌడ్‌ను నియమించాలని డీపీవోను కోరడంతో , శ్రీనివాస్ గౌడ్‌ను వ్యక్తిగత కార్యదర్శిగా నియమించారు.

## గిరిజనుల సమస్యల పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



**వెల్దండ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనల సమస్యలను ఎాంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వ్యాప్తంగా సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్ కర్నూల్ కలెక్టర్ సంతోష్ కు సేవాలాల్ సేన నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. 10 శాతం రిజర్వేషన్ జీవో నెం: 33 ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చట్టబద్ధత కల్పించి జీవో నెం:3 ఏజెన్సీ ప్రాంతంలో కొనసాగించాలనీ , రాష్ట్రంలో జోరుగా సాగుతున్న నకిలీ విత్తనాలను అరికట్టి ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలనీ , ప్రత్యేక ఎస్టి కమిషన్‌ను ఏర్పాటు చేయాలనీ , నూతన గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి తండా అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలనీ , తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో బంజారాలను గౌరవించి మంత్రి పదవిని ఇవ్వాలని , అధిక ఫీజులను వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల దందాలను అరికట్టాలనీ, విద్యా హక్కు చట్ట ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థలలో ఎస్సి, ఎస్టీలను 25% సీట్లును ఉచితంగా కేటాయించాలనీ, నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని సేవాలాల్ సేన నాయకులు కలిసి ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని కలెక్టర్ కు అదజేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ .వైస్ ప్రసిడెంట్ జైరాం నాయక్ . ప్రధాన కారియదర్శి విమల్ నాయక్ . యువ సేన శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తైబజార్ వసూళ్లలో గోల్‌మాల్ ..



### - అధిక మొత్తంలో వసూళ్లు చేస్తు మున్సిపాలిటీ ఆదాయానికి గండి
### - ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుని చిరు వ్యాపారులను రక్షించాలి
### - అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీలోచిరువ్యాపారులతో వసూలు చేసే తైబజారు వసూళ్లలో గోల్‌మాల్ జరిగిందని, గత కొన్ని సంవత్సరాలుగా కొందరు వ్యక్తులు ప్రజాప్రతినిధుల తో కుమ్మక్కై తక్కువ ధరకే తైబజారు వేలంలో కాంట్రాక్టు దక్కించుకొని చిరు వ్యాపారుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తూ మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నారని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్నగర్ మున్సిపాలిటీలో అక్కడి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కౌన్సిల్ కు సూచించి, తైబజార్ వసూళ్లను మాఫీ చేసి చిరు వ్యాపారులకు ఉపశమనం కలిగించారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని వనపర్తి మున్సిపాలిటీలో తై బజారు వేలాన్ని, చిరు వ్యాపారులతో వసూళ్లను ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ సిబ్బంది చిరు వ్యాపారుల నుంచి వసూళ్లు చేస్తున్న తై బజారుకు రసీదు కూడా ఇవ్వడం లేదని ఆయన వెల్లడించారు. చాలా సంవత్సరాలుగా మున్సిపాలిటీలో తైబజార్ వేలం తక్కువగా పాడుతూ, చిరు వ్యాపారులతో, సంతలో అధిక మొత్తంలో వసూళ్లు చేస్తూ కొందరు మాఫియాగా తయారై మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నారని, అతి తక్కువ డబ్బులు మున్సిపాలిటీకి చెల్లిస్తూ మార్కెట్లో చిరు వ్యాపారుల దగ్గర నిత్యం దౌర్జన్యంతో అధిక డబ్బులు వసూలు చేస్తూ పబ్బం గడుపుకుం టున్నారని ఆయన తెలిపారు. తై బజారు కాంట్రాక్టర్లతో కొందరు ప్రజాప్రతినిధిలు కుమ్మక్కై తెలివిగా తై బజారు వేలం జరగకుండా కాలయాపన చేస్తు... వారే తక్కువ వేలానికి టెండర్లు వేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే, కలెక్టర్ చర్యలు తీసుకుని , చిరు వ్యాపారులను రక్షించాలని ఆయన కోరారు.

## కులము పేరుతో దూషించిన వ్యక్తికి రెండు సంవత్సరాల జైలు శిక్ష , జరిమానా విధింపు

**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** గురువారం రోజు వి. శారదా దేవి మహబూబ్ నగర్ స్పెషల్ సెషన్స్ జడ్జి ఫర్ ఎస్సీ ఎస్టీ నేరస్తుడు అయిన దామరగిద్ద మండలం అన్నా సాగర్ గ్రామనికి చెందిన రాంరెడ్డి కొడుకు జగన్నాథ (34) వృత్తి ప్రైవేటు ఉద్యోగి పై నేరము నిరూపణ అయినందున రెండు సంవత్సరాల జైలు శిక్షతోపాటు 15 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వనైనది. కేసు యొక్క వివరాలు : దామరగిద్ద మండలం అన్నాసాగర్ గ్రామానికి చెందిన మల్లేష్ (మాదిగ) అనే ఫిర్యాదుదారుడు 2016 డిసెంబర్ 24 నాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా 2016 డిసెంబర్ 9 నాడు గ్రామంలో గౌడ్స్ రెడ్డిల పంచాయతీలో గ్రామస్తులందరూ అక్కడ ఉండగా రామిరెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదుదారుని వద్ద మాట్లాడుతుండగా రామి రెడ్డి కుమారుడైన జగన్నాథరెడ్డి ఫిర్యాదు వైపు కోపంతో చూస్తూ దురుసుగా వచ్చి తనను ఉద్దేశపూర్వకంగా కులం పేరుతో దూషిస్తూ అసభ్య పదజాలంతో మాట్లాడి అతని దగ్గర ఎందుకు మాట్లాడుతున్నావు అని లాగుకొని పోయినారు. 2016 డిసెంబర్ 20 నాడు పెద్దల సమక్షంలో కూర్చుని మాట్లాడగా తనకు ఎలాంటి న్యాయం జరగనందున దామరగిద్ద పిఎస్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా అప్పటి దామరగిద్ద ఎస్సై శ్రీ నరేష్ ఎఫ్ఐఆర్ జారీ చేయగా, అప్పటి డీఎస్పీ శ్రీ శ్రీనివాసరెడ్డి కేసు సాక్షులను విచారించగా అప్పటి డీఎస్పీ జి శ్రీధర్ చార్జిషీట్ ఫైల్ చేయగా, శ్రీరాంబక్ష అడిషనల్ పిపి ఎస్సీ ఎస్టీ కోర్ట్ మహబూబ్ నగర్ 8 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి విచారించినారు. బెక్కం జనార్దన్ మహబూబ్ నగర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రిన్సిపల్ సేషన్ కోర్టు నేరస్తులకు వ్యతిరేకంగా కోర్టులో వాదనలు వినిపించినారు. ప్రస్తుత నారాయణపేట సీఐ అయినా శివశంకర్ ఆదేశానుసారం దామరగిద్ద ఎస్ఐ వసంత సాక్షులను పిపి ముందు ప్రవేశపెట్టినారు. బాలకృష్ణ కోర్టులైజనింగ్ ఆఫీసర్ సిడిఓ లు విజయ్ కుమార్, నరసింహులు ఎస్సీ ఎస్టీ మహబూబ్ నగర్ లో నారాయణపేట జిల్లా నుండి సాక్షులను క్రమ పద్ధతిలో కోర్టులో హాజరు పర్చడం జరిగింది. గురువారం ఎస్సీ ఎస్టీ స్పెషల్ సెషన్స్ జడ్జ్ వి. శారదా దేవి తీర్పు వెలువరించి నేరస్తులకు శిక్ష ఖరారు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పి పి లకు, పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## మఖ్తల్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పిలుపు



**మక్తల్ మేజర్ న్యూస్ :** మఖ్తల్ మున్సిపాలిటీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ పావని మల్లిఖార్జున్ అధ్యక్షతన జరిగిన పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే పాల్గొని కీలక సూచనలు చేశారు. వార్డులలో సీసీ రోడ్లు, డ్రైన్లు, వర్ష కాలం దృష్ట్యా పైప్ లైన్లు, మోటార్ రిపేర్లు , రానున్న వర్షాకాలంలో చెయ్యవలసిన పనులపై చర్చించారు. 43 ఏజండా అంశాలకు గాను అన్నీ అంశాలను తీర్మాణాలు ఆమోదించారని కమిషనర్ భోగేశ్వర్ తెలిపారు. శాసన సభ్యులు మాట్లాడుతూ... పట్టణాభివృద్ధికి కావాల్సిన చేయాలసిన పనుల పై తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. సమావేశంలో వైస్ చైర్ పర్సన్ అఖిల రాజశేఖరరెడ్డి, వార్డు కౌన్సిలర్ లు, కో ఆప్షన్ మెంబెర్స్, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## ఆల్బెండెన్ జోల్‌తో సంపూర్ణ ఆరోగ్యం

### - విద్యార్థులకు దుస్తులు పుస్తకాలు పంపిణీ - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** నులిపురుగుల వల్ల రక్తహీనతతో బాధపడుతూ బలహీనంగా ఉన్న బాలలకు ఆల్బెండెన్ జోల్ మాత్ర వేయిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని దమగ్నాపూర్ గ్రామంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అల్బెం డెన్ జోల్ మాత్రలను వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందని తెలిపారు.కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు.అనంతరం విద్యార్థులకు దుస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో అప్పంపల్లి విండో చైర్మన్ సురేందర్ రెడ్డి పి ఆర్ టి యు మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి మండల నోడల్ అధికారి జిహెచ్ఎం మురళీకృష్ణ వైద్యాధికారి రాహుల్ సిఆర్‌పి విజయసింహ హెచ్ఎం లు .రంజిత్ కుమార్ .ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మధుసూదన్ రెడ్డి .అనిల్ రెడ్డి. రఘుపతి రెడ్డి .రంజిత్ రెడ్డి .గోవర్ధన్ .హెల్త్ సూపర్ వైజర్ కృష్ణయ్యగౌడ్. ఉపాధ్యాయులు గంగయ్య. అనిత. సుజాత . అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టు పంచల కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**బాలానగర్ మేజర్ న్యూస్** బాలానగర్ మండలం నేరేళ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కే సుధాకర్ గౌడ్ కుమార్తె శ్రీవిద్య, కుమారుడి భరత్ గౌడ్ పుట్టు పంచల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి హాజరైనారు. గురువారం ఈ మేరకు రాజాపూర్ మండల కేంద్రంలోని షాక్ గార్డెన్ ఫంక్షన్ లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని చిన్నారి చిరంజీవిలను ఆశీర్వదించారు. అలాగే ఇతర పార్టీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై ఆశీర్వదించారు. సందర్భంగా చిన్నారుల తండ్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ గౌడ్ కు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవత పోచమ్మ తల్లి గుడి నిర్మాణం చేపట్టాలని కదం తొక్కిన గ్రామస్తులు



**అమ్రాబాద్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని గ్రామందేవత పోచమ్మ తల్లి వేల సంవత్సరాల నుండి చెట్ల కిందనే ఆ దేవతని కొలుస్తున్నారు ఇప్పుడు గ్రామస్తులు అందరూ కలిసి పోచమ్మ తల్లి గుడి నిర్మాణం చేపట్టాలని గౌడ కులస్తుల జాగాలో ఎప్పటినుంచో అక్కడే అమ్మవారిని కొలుస్తున్నారు ఇప్పుడు ఆ భూమికి సంబంధించిన భూమి యజమాను లు అమ్మవారికి రెండు ఫ్లాట్ల జాగాను అమ్మవారికి ఆలయం కోసం జగాను కేటాయించారు గ్రామంలో అన్ని కులాల వారు అక్కడికి చేరుకుని అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం గ్రామస్తులు అందరూ సహకరించాలని కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసి పునర్ నిర్మాణం కోసం అందరూ ఏకతాటిగా వచ్చి నిర్మాణ పనులలో భాగస్వాములు అయితున్నారు ఈ కార్యక్రమంలో నోముల నారయ్య గౌడ్ నోముల పెద్ద మల్లయ్య పాపిశెట్టి సత్యనారాయణ గంగిశెట్టి నాగరాజు నోముల తిరుపతయ్య గౌడ్ సొరకారపు శ్రీనివాసులు వడుగుల శ్రీనివాసులు శంకర్ గౌడ్ మొగిలి మడేలు ఎలిజాల కృష్ణయ్య పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** చందాపురం గ్రామానికిచెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త యమదుగ్గి తల్లి నాగేంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. స్థానిక ఎంపీపీ కిచ్చారెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి నాగేంద్రమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేంద్రమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మాజీ జడ్పిటిసి గొల్ల వెంకటయ్య, ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## మండల వాసికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు




**వంగూరు మేజర్ న్యూస్ :** కోనేటి పురం గ్రామానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ మెండే అంజయ్యకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కినట్లు కుటుంబీకులు గురువారం తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో అంజయ్య గణిత శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆల్ఫా ఇంటర్నేషనల్ పబ్లికేషన్ వారు గణితశాస్త్రంలో చేసిన విశిష్ట సేవలకు గాను ప్రతి ఏటా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేస్తారు అందులో భాగంగా మండల వాసి మెండేఅంజయ్యకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. అవార్డు రావడం పట్ల కళాశాల సిబ్బంది బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా కలెక్టర్‌కు ఘన సన్మానం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ను గురువారం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలే బొకేతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఖరీఫ్ 2023-24 సంబంధించిన పెండింగ్ లో ఉన్న బియ్యం డెలివరీలు వేగవంతం చేయాలని సూచించడం జరిగిందన్నారు, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, జిల్లాలోని మిల్లర్ లు త్వరగా బియ్యాన్ని ఎఫ్సీఐకి అప్పజెప్పాలని ఆదేశించడం జరిగిందని రమేష్ బాబు పేర్కొన్నారు.

## కుప్పగ%శీ%డ్ల. రాచుర్ బస్‌ను పునఃరుదరించాలి



**వెల్దండ :** విద్యా సంవత్సరం ప్రారంభం అయిన సందర్బం గా వెల్దండ మండల పరిధి లోని రాచుర్. కుప్పగాండ్ల .గ్రామాలకు విద్యార్థులకు. ప్రయాణికులకు ఇబ్బంది కల్గ కుండా సెటల్ బస్ ను నడిపించాలని కోరుతూ యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు పడకంటి వెంకటేష్. డిపో మేనేజర్ సుభాషిణి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ త్వరలో బస్ వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు వెంకటేష్ తెలిపారు.

# మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల ఇంటింటి సర్వే ఈ వారాంతంలోగా పూర్తి కావాలి

### - సీజనల్ వ్యాధుల నివారణకు కార్యాచరణ ప్రణాళికా పకడ్బందీగా ఉండాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రతి ఇంటింటికీ తిరిగి మిషన్ భగీరథ నీళ్ళు వస్తున్న తీరు సమస్యల పై చేపడుతున్న సర్వే ఈ వారాంతంలోగా పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారులు, ఎంపిఓలను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపీడీఓ లు, ఎంపీఒలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రతి ఇంటికి సరిపడ స్వచ్ఛమైన తాగు నీరు అందుతుందా లేదా అన్ని క్షేత్రస్థాయిలో చేపడుతున్న ఇంటింటి సర్వే వేగవంతంగా చేసి వారాంతానికి పూర్తి అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీవోలు ఎంపీవోలు పంచాయతీ సెక్రెటరీలకు ఇచ్చినటువంటి లక్ష్యాలు మాత్రమే కాకుండా గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిని సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సర్వే పూర్తి అయిన గ్రామము నుండి పంచాయతీ సెక్రెటరీ ద్వారా నివేదిక అందజేయాలని సూచించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలు, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వాటిని నివారించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలోని మురుగు కాలువలను గుర్తించి అందులోని పుడుకుపోయిన మట్టి, చెత్తా చెదారాన్ని ముందుగా తొలగించాలని సూచించారు.అదేవిధంగా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని అందులో భాగంగా అంగన్వాడి ఆశా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ గ్రామంలో ఎక్కడ నీటి నిలువ లేకుండా శుభ్రం చేయించాలన్నారు. ప్లాస్టిక్ బాటిల్ లు పాత టైర్లు కొబ్బరి చిప్పలు నీటి ట్యాంకులు కూలర్లలో నీటి నిల్వలు ఉంటాయని వాటిని తొలగించడమే డ్రై డే అని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి నెలలు ఉండే చోట గాంభూజియా చేపలు ఆయిల్ బాల్స్ వదలాలని అదేవిధంగా దోమల నివారణకు ప్రతిరోజూ ఫాగింగ్ చేయించాలని సూచించారు . ప్రతి నెలలో 1, 11, 21వ తేదీలలో మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయించాల్సి ఉంటుందని అందులో భాగంగా రేపు 21వ తేదీన జిల్లాలోని ప్రతి ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంక్ శుభ్రం చేయకముందు ఒక ఫోటో శుభ్రం చేశాక ఒక ఫోటో తీసి పంపించాలని ఆదేశించారు. అవసరమైన చోట అవసరమైన మేరకు ట్యాంక్ లలో ఆలం కలపడం, క్లోరినేషన్ చేయడం వంటివి చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడైనా పరిశుభ్రత లేకుండా వ్యాధులు ప్రబలితే అందుకు పంచాయతీ సెక్రెటరీలు బాధ్యత వహించాల్సి ఉంటుందనీ హెచ్చరించారు. ప్రతి గ్రామ పంచాయతి లో హాజరు రిజిస్టరు ఉండాలని అందులో మల్టీ వర్కర్ల సంతకాలు కచ్చితంగా ఉండాలన్నారు. నేటి నుండి తనతో సహా అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈఓ, డిపిఓలు గ్రామాలలో ఆకస్మిక సందర్శనలు చేస్తారని తెలిపారు.ఈ సమావేశంలో జడ్పి సి. ఈ. ఒ యాదయ్య, డి.ఎల్.పి. ఒ రఘునాథ్ రెడ్డి, ఎంపీడీఓ లు, డి.పి. ఒ లు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష లికేజ్ పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి

### - నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించాలి - వర్ధం పర్వతాలు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా 25 లక్షల మంది నీట్ పరీక్ష రాస్తే మొదటి ర్యాంకు 67 మందికి రావడానికి పేపర్ లీకేజీ చేసిన బిజెపి రాష్ట్రాల ప్రభుత్వాలపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించి వెంటనే దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పర్వతాలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అచ్చంపేట పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్ లో సీపీఎం పార్టీ నేతలు రాజకీయ శిక్షణ తరగతులు రెండో రోజు నిర్వహించారు భారత దేశ చరిత్ర కమ్యూనిస్టుల పాత్రపై వివరించారు అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీ పై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితులపైన కఠిన చర్యలు తీసుకోవాలని నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని అన్నారు దేశ భవిష్యత్తుతో మోడీ చలగాటమాలడం సరికాదన్నారు దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం సరికాదని బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే ఎందుకు పేపర్ లీకేజీలు అవుతున్నాయని ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు దేశంలో మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసి మాటలు చెప్పుతూ పూట గడపాలని చూస్తే ఊరుకునేది లేదని మండిపడ్డారు ఇప్పటికైనా నీట్ పరీక్షను రద్దుచేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా సుప్రీంకోర్టు జడ్జిలచే విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దేశ్య నాయక్, అచ్చంపేట.బల్మూర్. ఉప్పునుంతల. మండల కార్యదర్శులు మల్లేష్ .శంకర్ నాయక్ . నాగరాజు నాయకులు సైదులు, రాజు .శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట ఆర్డిఓ కార్యాలయం సబ్ కలెక్టర్గా పేరు మార్పు : ఉత్తర్వులు జారీ




**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట ఆర్డిఓ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంగా ప్రభుత్వ కార్యదర్శి శాంతకుమారి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్డీవో కార్యాలయాలను సబ్ కలెక్టర్ కార్యాలయంగా మార్పులు చేస్తున్న కార్యక్రమంలో భాగంగా పరిపాలన సౌలభ్యం కోసం ప్రజలకు మరింత చేరువై సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్డీవో కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయాలుగా మార్పు చేసింది. గత ప్రభుత్వ హయాంలో అచ్చంపేట పట్టణాన్ని మున్సిపాలిటీగా తదుపరి డివిజన్ గా మార్పు చేసింది నేడు సబ్ కలెక్టర్ కార్యాలయంగా ఆర్డీవో కార్యాలయాన్ని మార్చడంతో పరిపాలన ప్రజలకు మరింత చేరువ అవ్వాలని ఉద్దేశంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో నాగర్ కర్నూలు జిల్లా లోని అచ్చంపేట ఆర్డీవో కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అచ్చంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు కావడంతో ఐఏఎస్ అధికారి నియామకం జరుగుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు:- అచ్చంపేట పట్టణంలో ఆర్డీవో కార్యాలయానికి బదులు సబ్ కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు కావడంతో ప్రజలు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రజలకు పాలన మరింత చేరువై సౌలభ్యంగా ఉంటుందని అంటున్నారు.

# మున్సిపల్ కార్మికుడు చంద్రయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి : సిఐటియు



**పాలమూరు మేజర్ న్యూస్ :** డ్రైనేజీ లో దిగి చనిపోయిన మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుడు చంద్రయ్య కుటుంబానికి మున్సిపాలిటీ నిధులనుండి 5 లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నాయకులు ఎన్. కురుమూర్తి,ఎర్ర నర్సింలు, బాలరాజు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎనుగొండకు చెందిన మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్ చంద్రయ్య హౌసింగ్ బోర్డు కాలనీలో విధులు నిర్వహిస్తూ డ్రైనేజీలో దిగి చనిపోయిన స్థలం వద్దకు వారు చేరుకొని అక్కడే ఉన్న మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందించారు. చంద్రయ్య మరణం తో అతని భార్య బాలమ్మ, కూతురు, కుమారుడు వీరిన పడ్డారని తెలిపారు. నిరుపేద దళిత చంద్రయ్య మీదనే కుటుంబం బ్రతుకుతుందని అతనికి రావలసిన పిఎఫ్ ఇన్సూరెన్స్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.చంద్రయ్య మృతదేహాన్ని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ, సింగల్ విండో డిసిసిబి అధ్యక్షులు కోరమోని వెంకటయ్య, బండ మీద పల్లి కౌన్సిలర్ యాదగిరి గౌడ్, పురుషోత్తం తదితరులు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సంఘటన ప్రదేశానికి వారు వచ్చారు . ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని, ప్రతి వర్కర్ కు ఎస్బిఐ ఇన్సూరెన్స్ ,పోస్టల్ ఇన్సూరెన్స్, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పది లక్షలది చేయించాలని మునిసిపల్ అధికారులకు యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.

## కలెక్టర్‌ను సన్మానించిన టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆదిత్య సురభి ని గురువారం టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష మర్యాదపూర్వకంగా కలిసి శాలు వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలు వాటి పరిష్కార మార్గాలపై విద్య వైద్యం అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు చాంద్ పాషా, మైనార్టీ సీనియర్ నాయకులు షాజద్ రసూల్ షరీఫ్, మలిదశ ఉద్యమ నాయకుడు ఎండి రఫీక్ పాల్గొన్నారు.

## ఆదివాసి మహిళను చిత్రహింసలు పెట్టి వేధించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### -తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** కాట్రాజు ఈశ్వరమ్మ ఆదివాసి చెంచు మహిళ భూమిని కౌలుకు తీసుకొని ఆ మహిళనే ఇంట్లో నిర్బంధించి చిత్రహింసలు పెట్టిన వెంకటేష్ అతని కుటుంబ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కొల్లాపూర్ నియోజకవర్గంలో చింతపల్లి గ్రామానికి చెందిన కాట్రాజు ఈశ్వరమ్మ ఆమె భర్త ఏదన్న సొంత భూమి కౌలుకు తీసుకున్న వెంకటేష్ వారి కుటుంబ సభ్యులు పది రోజుల నుంచి ఇంట్లో నిర్బంధించిన ఈశ్వరమ్మను చిత్రహింసలు పెట్టి దాడి చేసిన వెంకటేష్ వారి కుటుంబ సభ్యుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదే విధంగా ఆదివాసీ గిరిజన మహిళ ఈశ్వరమ్మ కుటుంబాన్ని ప్రభుత్వము ఆదుకోవాలని కోరారు కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు శ్రీరాం,భాష, వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 50,500రూపాయలు పలికిన పశువుల సంత




**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోయిలకొండ గ్రామపంచా యతీ కార్యాలయంలో పశువుల సంత వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో పలువురు పాల్గొని వేలంపాట పాడారు. అందులో భాగంగా పి. శివకుమార్ వేలంపాట 50,500 రూపాయలకు పశువుల సంతను వేలంలో తీసుకోవడం జరిగింది. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే పశువుల సంతలో రూపాయలు వసూలు చేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ మహమ్మద్ హైమాద్, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై .విద్యాసాగర్ గౌడ్, ఆంజనేయులు, ఖాజా నవాజ్, రామస్వామి, విక్రమ్ గౌడ్, శ్రీను ,మనోజ్, ఎం.సత్యనారాయణ,మై బూ , తదితరులు పాల్గొన్నారు.

## నూతన బాత్ రూముల నిర్మా ణానికి భూమి పూజ



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నూతన బాత్రూముల నిర్మాణానికి గురువారం మండల జెడ్పిటిసికేవీయన్ రెడ్డి భూమి పూజ చేశారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉన్నత పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహిస్తుండగా బాత్రూములు లేక విద్యార్థులుఅవస్థలు పడుతున్నారని పాఠశాల యాజమాన్యం జెడ్పిటిసి దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆయన స్పందించి నూతనంగా బాత్రూంల నిర్మాణా నికి ధనవంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే ఇచ్చిన మాట ప్రకారం నూతన బాత్రూంల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. దీంతోపాటు కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణంతోపాటు బాత్రూముల మరమ్మతులు చేయిస్తానని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ పిఆర్ఏఈ మణిపాల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి మనోహర్ ఎంపీటీసీ రమేష్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండిత్ రావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో మంత్రుల అవినీతితో అభివృద్ధి కుంటు పడింది

**- నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి**

**- తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా బిఆర్ఎస్ నాయకుల ప్రచారం : జెడ్పి చైర్ పర్సన్ సరిత**





**గద్వాల మేజర్‌న్యూస్:** పార్లమెంటు ఎన్నికలలో నాగర్‌కర్నూల్ ఎంపిగా మల్లు రవి గెలుపు పొంది మొట్టమొదటి సారిగా గద్వాల నియోజకవర్గానికి విచ్చేయుసిన సందర్భంగా మండల పరిధిలోని అనంతపురం స్టేజి వద్ద జెడ్పి చైర్ పర్సన్,గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి గజ్జెమాలతో ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి గద్వాల పట్టణానికి విజయోత్సవ ర్యాలీగా చేరుకుని,జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్,అంబేద్కర్, రాజీవ్ గాంధీ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాత బస్టాండ్ లోని వైఎస్ఆర్ కూడలిలో పార్లమెంటు సభ్యుడు మల్లు రవి మాట్లాడుతూ గత కల్వకుంట్ల కుటుంబ సభ్యుల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని, పది సంవత్సరాల పాటు పరిపాలించిన బిఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించి తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రచారం చేస్తున్నారని మల్లు రవి విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీ లను తుంగలో తొక్కింది వాస్తవం కాదా, నిరూపించుకుంటారా, సవాలు విసిరాడు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం నావంతు కృషి ఉంటుందని, అభివృద్ధి చేయడానికి గద్వాల ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని, పార్లమెంటు ఎన్నికల సమయంలో నేను ఎంపిగా గెలిచి వెంటనే గద్వాల నియోజకవర్గని దత్తత తీసుకుంటానని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత కు,ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం దత్తత తీసుకొని ఈ ప్రాంతాన్నికి అన్ని విధాలుగా అభివృద్ధిలో నా పాత్ర ఉంటుందని మల్లు రవి పేర్కొన్నారు. జెడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే. ప్రగతి భవన్ ను జ్యోతిరావు పూలే ప్రజా భవన్ చేసిన ఘనత సిఎం రేవంత్ రెడ్డి కి దక్కుతుందని, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన పథకాలో అక్రమంగా మంత్రులు, ఎమ్మెల్యేలు,వారి నాయకుల సంపదకే సరిపోయిందని సరిత అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పి చైర్ పర్సన్ బండారి భాస్కర్,మాజీ కన్మూర్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్,ధరూర్ మండల జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి, మాచర్ల వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్, ఓబిసి అధ్యక్షుడు నల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, అమరావాయి కృష్ణారెడ్డి, మధుసూదన్ బాబు,గట్టు సత్యనారాయణ, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,అల్వాల రాజశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, సీసాలు వెంకటేష్ రెడ్డి, ఆనంద్ గౌడ్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని విద్యార్థుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలపై తగిన చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీధర్ సుమన్.గారికి వినతి పత్రం అందజేశామని జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు.వారు మాట్లాడుతూ,వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు అడ్మిషన్ ఫీజు పేరు పైన 3500 నుంచి 5000 రూపాయలు వసూలు చేస్తున్నారని తెలిపారు. తక్షణమే %ఙ×జూ% కళాశాలలను సందర్శించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.అదే విధంగా జిల్లా కేంద్రం లో అనుమతి లేకుండా కొన్ని ప్రైవేట్ జూనియర్ కలశాలలు నడుస్తున్నాయని తక్షణమే మూసివేయాలని అన్నారు. అకాడమీల పేరుతో అడ్మిషన్లు చేస్తూ జూనియర్ కళాశాలలు నడుపుతూ ఇష్టానుసారం విద్యా వ్యాపారమే లక్ష్యంగా పలు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అకాడమీల పేరుతో కోచింగ్ సెంటర్ల పేరుమీద పలు బ్రాంచిలు ఓపెన్ చేసి నీట్, ఐఐటి పేరుమీద విద్యార్థులను వారి నుండి అడ్మిషన్ లు చేస్తూ కళాశాలలు నడిపిస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. విద్యాధికారి స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్ సహాయ కార్యదర్శి నందు శ్రీనాథ్ నాయకులు మణికంఠ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు సెంటర్లో నిలబెట్టాలి : అఖిలపక్షం నాయకులు




**ఐజ.మేజర్ న్యూస్ :** అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో పెద్దవాళ్లపై నిర్మిస్తున్న బ్రిడ్జి మరియు రోడ్డు నిర్మిస్తున్న తరుణంలో అంబేద్కర్ విగ్రహానికి ఇబ్బందికరంగా ఉంది కాబట్టి ఆ విగ్రహాన్ని రోడ్డు సెంటర్లో నిలబెట్టాలని అఖిలపక్షం నాయకులు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే గురువారం అఖిలపక్షం నాయకులు మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్నకు అంబేద్కర్ విగ్రహం పై మరియు వ్యాపారస్తులకు నాలుగు రోడ్ల కూడలి ప్రజలకు అనుకూలంగా ఉండాలని వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం వేగవంతంగా చేపడుతున్న తరుణంలో అంబేద్కర్ విగ్రహం పై పలుమార్లు రోడ్డు మధ్యలో ఉంచాలని మున్సిపల్ చైర్మన్చిన్న దేవన్న, మున్సిపల్ కమిషనర్ కు ఉన్నతాధికారులకు విన్నవించాము ప్రతి ఒక్కరు సానుకూలంగా స్పందించారు కాబట్టి అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు మధ్యలో ఉంచాలని కోరారు అలాగే అంబేద్కర్ చౌరస్తా అనేక ప్రజలకు వ్యాపారం అనుకూలంగా ఉంది కాబట్టి ప్రజలకు సౌకర్యంగా ఉండేలా నాలుగు రోడ్ల అంబేద్కర్ కూడాలిని నిర్మించాలని కోరారు.

## రజక భవన కమ్యూనిటీ హాలు ప్రారంభోత్సవం

**- ఎంపిపి సోమేశ్వరమ్మ తన వంతుగా కమ్యూనిటికి ఎనిమిది లక్షలు**

**- ప్రారంభించిన యంపిపి సోమేశ్వరమ్మ, జడ్పిటిసి వెంకట్రామమ్మ**



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** పెద్దమారు గ్రామ రజక భవన కమ్యూనిటీ హాలు ప్రారంభోత్సవం నిర్వహించిన చిన్నంబావి మండల యంపిపి సోమేశ్వరమ్మ, మండల జడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రామమ్మ , సింగల్ విండో చైర్మన్ నరసింహారెడ్డి చిన్నంబావి మండలం పెద్దమారు గ్రామ రజక సంఘం కమ్యూనిటీ హాలు ప్రారంభోత్సవం నిర్వహించిన చిన్నంబావి మండల యంపిపి సోమేశ్వరమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎన్నికల సమయంలో రజకులకు కమ్యూనిటీ హాలు నిర్మాణం చేస్తామని మాట ఇచ్చాము మా నిదుల నుండి ఐదు లక్షలు నా సొంతంగా ఎనిమిది లక్షల రూపాయలు ఖర్చు చేసి ఈ రజక భవన నిర్మాణం ఏర్పాటు చేసామని ప్రజా సేవలోనే ఆనందం కలుగుతుందని ఈ ప్రారంభ కార్యక్రమానికి ప్రొటోకాల్ ప్రకారం అందరికీ చెప్పాం కానీ మహిళా ప్రజాప్రతినిధులు అనే వివక్షతో అదికార నాయకులు సంబంధిత అధికారులు హాజరు కాలేదని ఈసందర్భంగా యంపిపి సోమేశ్వరమ్మ అన్నారు అదేవిధంగా జడ్పిటిసి మాట్లాడుతూ యంపిపి తమ నిదుల నుండి ఐదు లక్షలు సొంత ఖర్చు ఎనిమిది లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మాణం ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి అని ప్రశంసించారు అలాంటి వారిని ప్రోత్సహిస్తూ భవిష్యత్తులో రజక సంఘం కమ్యూనిటీ సభ్యులు యంపిపి సోమేశ్వరమ్మ సహకారంతో ఉండి రాజకీయ ఎదుగుదలకు తోడ్పాటు అందించాలన్నారు ఈ సందర్భంగా మాస్టర్ మోహన్ సార్ మాట్లాడుతూ తమకు తమ గ్రామానికి యంపిపి సోమేశ్వరమ్మ ఒక ఆదర్శ ఉన్నత నాయకురాలని కొని యాడారు యిట్టి కార్యక్రమంలో స్థానిక రజక సంఘం కమ్యూనిటీ సభ్యులు మాజి సర్పంచ్ పల్లె మద్దిలేటి, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా విధానంపై ఒకరోజు కార్యాశాల నిర్వహణ




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ఐక్యూఏసి ఆధ్వర్యంలో ఉన్నత విద్యాసంస్థల్లో వివిధ గుణాత్మక విషయాలలో ఇన్పుట్, ప్రాసెస్, అవుట్ కమ్స్ ఇంపాక్ట్, యొక్క పాత్ర అనే అంశంపై ఒకరోజు కార్యాశాల నిర్వహించారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 కి అనుగుణంగా ఆధునిక, గుణాత్మక మరియు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో విధివిధానాలను వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ టి విజయలక్ష్మి, అకాడమిక్ కోఆర్డినేటర్ ఆర్ లావణ్య, సురయ్య జబీన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. శ్రీపాద గంగాధర్, అమీనా ముంతాజ్ జహాన్ పాల్గొన్నారు.

# గుడి స్థలం ఆక్రమించారని చైర్మన్‌కు ఫిర్యాదు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని గచ్చు బావి శివాలయం గుడి స్థలాన్ని కొందరు ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ గురువారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కు శివాలయ భక్త బృందం సభ్యులు ఫిర్యాదు చేశారు. సొంత స్థలంతో పాటు దేవాలయం స్థలాన్ని ఆక్రమించుకొని గుడికి వెళ్లకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆక్రమించుకున్న స్థలాన్ని ఆలయానికి అప్పగించి ఇరువైపులా ఆలయానికి వెళ్లేందుకు రహదారి ఏర్పాటు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు, ఆక్రమించుకున్న గుడి స్థలంపై వెంటనే చర్యలు తీసుకోవాలని చైర్మన్ ను కోరారు, వినతి ఇచ్చిన వారిలో కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, పంబల సుధాకర్, పర్ష పాకుల శేఖర్, రామరాజు, సత్యనారాయణ, శేఖర్, పరశురాములు, మల్లేష్, రాం పర్వతాలు, కేశవులు, ఎదుడ్ల శేఖర్, రాము తదితరులు ఉన్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకు స్థల పరిశీలన



**వెల్దండ :** రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకు మండల పరిధిలోని పెద్దా పూర్, చెరుకూరు గ్రామలో శివారులో అనువైన ప్రభుత్వ భూములను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం అధికారులతో కలిసి స్థలాలను పరిశీలించారు. స్థల పరిశీలన పూర్తవగానే కల్వకుర్తి నియోజకవర్గం లో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మిస్తామని ఎమ్మెల్యే సందర్భంగా పేర్కొన్నారు. మండలం ఇంకేమైనా అనువైన స్థలాలు ఉన్నాయా అనే కోణంలో తాహసిల్దార్ రవికుమార్ ను అని తెలుసుకున్నారు.

# సింగారంలో ఘనంగా ప్రారంభమైన శ్రీ నవ చండి మహాయాగా మహోత్సవ కార్యక్రమాలు




**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా మండలం లోని సింగారం గ్రామంలో గల అంభభవాని మందిరం నిర్వాహకులు లోక కళ్యాణార్ధం దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం మూడు రోజులపాటు నిర్వహించనున్న శ్రీ నవ చండి మహాయాగా కార్యక్రమం నేడు వేద మంత్రోచ్చరాల నడుమ ఘనంగా ప్రారంభమైంది ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి విశ్వజిత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక కళ్యాణార్థం జరుగుతున్న ఈ యాగ వేడుకలలో పాల్గొనడం నా అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు, గ్రామ పెద్దలు సింగారం గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ధ్రువీకరణ పత్రాలు నిలిపివేతతో ఇబ్బంది పడుతున్నా ఇంటి యజమానులు

**- పంచాయతీ కార్యదర్శుల అధికారానికి కత్తెర**

**- ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఈ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలంటున్న యజమానులు**




**నారాయణపేట టౌన్, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీల్లో ఇళ్ల యజమానులకు కొత్త చిక్కొచ్చిపడింది. ఇళ్ల యాజమాన్య హక్కు ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో బ్యాంకుల్లో రుణాలు పొందేందుకు, ఇళ్ల క్రయవిక్రయాలకు, భాగ పంపిణీలకు ఆటంకం కలుగుతోంది. పంచాయతీల్లో ఇలాంటి పత్రాల జారీ యాజమాన్య ధ్రువీకరణ పత్రాలకు బ్రేక్ పడింది రుణాలు, క్రయవిక్రయ సమయాల్లో ఇక్కట్లు పడుతున్న ఇంటి యజమానులు గ్రామ పంచాయతీల్లో ఇళ్ల యజమానులకు కొత్త చిక్కొచ్చిపడింది. ఇళ్ల యాజమాన్య హక్కు ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో బ్యాంకుల్లో రుణాలు పొందేందుకు, ఇళ్ల క్రయవిక్రయాలకు, భాగ పంపిణీలకు ఆటంకం కలుగుతోంది. పంచాయతీల్లో ఇలాంటి పత్రాల జారీ అధికారాన్ని పంచాయతీ కార్యదర్శుల నుంచి తొలగిస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఈ ఏడాది లో ఫిబ్రవరి నెలలో ఉత్తర్వులివ్వడంతో ఈ సమస్య తలెత్తింది. గ్రామాల్లో సైతం పక్కా ఇళ్ల నిర్మాణాలు పెరగడం, ఆ ఇళ్లకు విలువ సైతం పెరగడంతో బ్యాంకులు ఇళ్ల పత్రాలు తాకట్టు పెట్టుకొని రుణాలిస్తున్న పరిస్థితి ఇటీవల కాలంలో పెరిగింది. రుణాల కోసమే కాకుండా ఇళ్ల క్రయవిక్రయాల సమయంలోనూ, ఉమ్మడి కుటుంబాలు విడిపడ్డప్పుడు భాగ పంపిణీలకు కూడా ఈ పత్రాల ఆధారంగానే వ్యవహారాలు చక్కబెడుతున్నారు. చట్టపరంగా, న్యాయపరంగా ఈ సర్టిఫికెట్ ఉంటే క్రయ, విక్రయానికి, భాగ పంపిణీకి కూడా చట్టబద్ధత కలుగుతుండటంతో వీటికి ప్రాధాన్యత పెరిగింది. పంచాయతీల్లో కార్యదర్శులే ఇంటి పన్నుల రిజిస్టర్లు, రివిజన్ రిజిస్టర్లలో నమోదైన ఇంటి యజమానుల వివరాల ఆధారంగా యాజమాన్య ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తూ వచ్చారు. అయితే ఉమ్మడి కుటుంబాలు వేరుపడేటప్పుడు యజమానిగా కుటుంబ పెద్ద ఉంటే, విడిపడ్డాక బై నెంబర్లతో ఆయా భాగాల మేరకు వివరాలు నమోదు చేసిన చోట ఇబ్బందులు ఉండేవి కావు. అయితే కొన్ని చోట్ల భాగ పంపిణీలయ్యాక కూడా ఇంటిపెద్ద పేరున, లేక గ్రామంలో ఉండే కుటుంబీకుల పేరునే ఇంటి యజమానిగా పన్నుల రిజిస్టర్, రివిజన్ రిజిస్టర్‌లో వస్తున్నాయని, ఇతర భాగస్తుల అభ్యంతరాలూ భారీగా రావడంతో ఇబ్బందికరంగా మారిందని కార్యదర్శులు వాపోయారు. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శుల ద్వారా ఈ ధ్రువపత్రాల జారీ ప్రక్రియను నిలిపివేస్తూ కమిషనర్ ఉత్తర్వులిచ్చారు. వ్యవసాయ పనుల నిమిత్తం, పిల్లల పెళ్లిళ్లు, ఉన్నతవిద్య తదితర అవసరాల కోసం ఇళ్లను తాకట్టుపెట్టుకొని బ్యాంకుల్లో రుణాలు పొందే వారికి ఇప్పుడు ఈ సర్టిఫికెట్లు లేకపోవడంతో రుణాలు పొందలేని పరిస్థితి నెలకొంది. నెలల కొద్దిగా ఈ సర్టిఫికెట్ల జారీ నిలిచిపోవడంతో పలు గ్రామాల్లో ఇళ్ల యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణం ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఈ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రౌండ్ స్కూలు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన షి టీం




**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు గురువారం రోజు ఉదయం నారాయణపేట జిల్లా కేంద్రంలోని గ్రౌండ్ స్కూల్లో విద్యార్థులకు షి టీం ఆధ్వర్యంలో పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు, సమీనా మాట్లాడుతూ... విద్యార్థులకు షి టీమ్ విధులపై మరియు చదువుపై శ్రద్ధ, భవిష్యత్తులో ఉన్నత చదువులు, క్రీడలు తదితర అంశాలపైన అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు సోషల్ మీడియాలో ఎక్కువసేపు కాలక్షేపం కాలక్షేపన చేయకుండా పిల్లలు బాగా చదవాలని, సోషల్ మీడియాలో ఎక్కువసేపు ఉన్న పిల్లలు చదువుపై కాన్సెంట్రేట్ చేయలేరు అని భవిష్యత్తులో నష్టపోయే అవకాశ అవకాశం ఉంది అలాగే అమ్మాయిలపై అఘాయిత్యాలు జరిగితే చర్యలు తప్పవు అని వివరించడమైనది. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి, ఈవ్ టీజింగ్ గాని ర్యాగింగ్ గాని అమ్మాయిలను ఫాలో అవ్వడం గాని అమ్మాయిలతో అసభ్యంగా మాట్లాడిన వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన చేతుల ద్వారా గాని కంటిచూపుతో గాని సైగలు చేసిన చట్టరిత్త నేరమని ఇట్టి విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే విద్యార్థులు అత్యవసర సమయంలో జిల్లా షి టీమ్ నంబరు 8712670398 కాల్ చేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సైబర్ క్రైమ్ జరిగినట్లయితే డబ్బు రూపకంగా నష్టపోయినట్లయితే వెంటనే 1930 కాల్ చేయాలని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, ఉపాధ్యాయులు, షీ టీం పోలీసులు బాలరాజ్, సమిన తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి మహిళను చిత్రహింసలు పెట్టి వేధించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలి : కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హన్మ%శీ%తు



**పెంట్లవెల్లి మేజర్ న్యూస్ :** కొల్లపూర్ నియోజకవర్గంలోని మొలచింతలపల్లి గ్రామానికి చెందిన కాట్రాజు ఈశ్వరమ్మ ఆదివాసి చెంచు మహిళ భూమిని కౌలుకు తీసుకొని ఆ మహిళనే ఇంట్లో నిర్బంధించి చిత్రహింసలు పెట్టిన వెంకటేష్ మరియు బండి శివ కుటుంబ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే అరెస్టు చేయాలని కెవిపిఎస్ ఆధ్వర్యంలో పెంట్లవెల్లి తసిల్దార్ హిమబిందు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గంలో మొల చింతపల్లి గ్రామానికి చెందిన కాట్రాజు ఈశ్వరమ్మ ఆమె భర్త ఈదన్న సొంత భూమి కౌలుకు తీసుకున్న వెంకటేష్ వారి కుటుంబ సభ్యులు పది రోజుల నుంచి ఇంట్లో నిర్బంధించిన ఈశ్వరమ్మను వివస్త్రను చేసి వో%శీ%టి నిండా కారం పూసి కండ్లల్లో కారం పెట్టి విపరీతంగా కొట్టి నాన్న చిత్రహింసలు పెట్టి దాడి చేసిన వెంకటేశు శివ వారి కుటుంబ సభ్యుల పైన చట్టపరమైన చర్యలు తీసుకొని ఆదివాసీ గిరిజన మహిళ ఈశ్వరమ్మ కుటుంబాన్ని ప్రభుత్వము ఆదుకోవాలని వారు కోరారు. ఈశ్వరమ్మ భూమిని కౌలుకు తీసుకొని కౌలు ఇవ్వకుండా అదే పొలంలో వారి కుటుంబ సభ్యులు వారి భూమిలోనే వ్యవసాయ పనులు చేయించుకుని డబ్బులు ఇవ్వకుండా, పెట్టింది తినమని చెప్పి ఇంట్లోనే బంధించి చిత్రహింసలు పెడుతున్న వెంకటేశు వారి కుటుంబ సభ్యులను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలి అన్నారు ఇట్లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు తిమ్మ స్వామి పొట్టేటి ,రాజు ,గొందితదితరులు పాల్గొన్నారు.

# పోలీసు వాహన డ్రైవర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం : ఎంటిఓ ఆర్ఎస్ఐ శివ శంకర్



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ట్రైనింగ్ సెంటర్ లో ఎంటిఓ ఆర్ఎస్ఐ శివశంకర్ గారి ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎస్ఐ శివ శంకర్ గారు మాట్లాడుతూ... జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని, రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరాలు జరగకుండా సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని, వాహనానికి ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల మెకానిజం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపరుస్తూ కండిషన్ లో ఉంచుకోవాలని సమయానికి ఆయిల్ సర్వీసింగ్ చేయించుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికారులకు వాహనాన్ని అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. వాహనాన్ని నడిపించే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ యూనిఫామ్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్ బోర్డ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తుపదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని హెచ్చరించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న మోటార్ వాహనాల యొక్క మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు కృషి చేయాలి

## - కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్వయంగా విద్యార్థులకు వేసి ప్రారంభించారు. నులిపురుగులు నివారణ కోసం ఈ మాత్రలు వేసుకోవడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు కలగజేయవని, ఒకవేళ నీదైన సమస్య ఏర్పడినట్లయితే దగ్గర్లోని వైద్యాధికారికి వైద్య సిబ్బందికి తెలియజేయాలని కోరారు. అనంతరం పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు స్వయంగా పిల్లలకు వేసిన జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ , ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో డాక్టర్ సుధాకర్ లాల్, డిఇఓ గోవిందరాజులు, జిల్లా ఇమినైజేషన్ అధికారి రవికుమార్ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వెంకట దాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు ఆరోగ్యం చాలా అవసరం:

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** విద్యార్థులకు చదువుతోపాటు మంచి ఆరోగ్యం అవసరమని, ఆరోగ్యంగా ఉన్న విద్యార్థులకే చదువు చక్కగా అర్థమవుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మహబూబ్ నగర్ పట్టణంలోని మాడ్రన్ హైస్కూల్లో గురువారం నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, రవీందర్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శంకర్ జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బాలు యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తు ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం లో భాగంగా గురువారం రాజోలి మండలం లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల లోను అలాగే అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న 1నుండి 19ఏళ్ళ వయసు ఉన్న వారందరికీ నులిపురుగుల నివారణ కై ఆల్బెండజోల్ 400ఎం జి మాత్రలను పంపిణీ చేశామని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు తెలిపారు. బహిరంగ ప్రదేశాలు లో మలవిసర్జన చేయకూడదని జాగ్రత్త లు చెప్పారు. ఈకార్యక్రమం లో రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాశ్,సూపర్వైజర్లు, ఏ ఎన్ఎమ్‌లు, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### మదనాపురంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన ఎంపీపీ

**మదనాపురం, మేజర్‌న్యూస్:** మదనాపురం మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో, కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను గురువారం ఎంపీపీ జున్ను పద్మావతి వెంకట్ నారాయణ పంపిణీ చేశారు. విద్యార్థులు వర్షాకాలంలో వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, నులి పురుగుల నివారణకు ప్రతి విద్యార్థి ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భవాని రెడ్డి, హెచ్ఎస్ ప్రమీల, మాజీ రైతుబంధు కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, ఎస్ వో తదితరులు ఉన్నారు.

**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** నులి పురుగుల నివారణ మాత్రలను గురువారం పెద్దమందడి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థనిలకు వైద్యాధికారి మంజుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ రఘు ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్, ఎంపీడీవో, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో గురువారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాల లోని విద్యార్థినీలకు మండల జెడ్పిటిసి కేవీయన్ రెడ్డి నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ వైద్యాధికారిని డాక్టర్ శృతి సిహెచ్ఓ సుధాకర్ పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ స్వాతి ఎంపిటిసి రమేష్ గౌడ్ జిల్లా కోఆప్షన్ మెంబర్ హమీద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండిత్ రావు హెల్త్ అసిస్టెంట్ మేషక్ ఏఎన్ఎం చంద్రకళ పాఠశాల ఉపాధ్యాయురాలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ మండల పరిధిలోని దాసర్ దొడ్డి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగాఏ. యన్. యం పద్మవతి మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, వర్షాకాలంలో వచ్చు వివిధ రకాల వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు నులిపురుగుల వ్యాప్తి,వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,విధుర్ కుమార్, రామ్ కిరణ్, మారుతి, మహేశ్వరి, అంగన్ వాడిటీచర్స్ బస్లింగమ్మ, సువర్ణ లు, ఆశావర్కర్లు వెంకటమ్మ, పార్వతమ్మలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నవాబు పేట్ మండలంలో కేజీబీవీ ,జెడ్ పి హెచ్ ఎస్































నవాబుపేట్ లో యంపీపీ అనంతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి వి నరేష్ చంద్ర మాజీ సర్పంచ్ శ్రీ గోపాల్ గౌడ్ జెడ్ పి హెచ్ ఎస్ జిహెచ్ఎం నాగ్యనాయక్ ,కేజీబీవీ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ అజ్రా పాల్గొన్నారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ చంద్ర విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్ ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వైద్య ఉద్యోగులు రాములు,బాలమ్మ, కలమ్మ ,హెచ్ ఎస్ విజయ హెల్త్ అసిస్టెంట్ శరభలింగం అవినాష్, జగదీష్, రజిత ,శకుంతల పాఠశాల ఉపాధ్యాయులు ఏఎన్ఎం మానస ఆసుపత్రి సిబ్బంది,ఆశా కార్యకర్తలు సరోజ,లక్ష్మి,నిర్మల,మాధవి పాల్గొన్నారు.

**ఐజ. మేజర్ న్యూస్ :** ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకుంటే నులి పురుగులను నివారించవచ్చని ఆర్ కే ఎస్ కే హెల్త్ కౌన్సిలర్ రామాంజనేయులు పేర్కొన్నారు గురువారం ఎన్ రెడ్డి ప్రోగ్రాంలో భాగంగా ఆయన కేజీవీబీ పాఠశాలను సందర్శించారు అనంతరం విద్యార్థినీలకు ఆల్వెండజోల్ మాత్రలు వేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు శుభ్రంగా ఉండాలని ప్రతి ఒక్కరూ అన్నం తినేటప్పుడు చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు రక్తహీనత లేకుండాఐరన్ మాతర వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు తిప్పమ్మ, కవిత,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### నులిపురుగుల మందులు వాడటంతో శారీరకంగా పిల్లలు ఎదుగుతారు : సిడిపిఓ దమయంతి

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి 10వ కేంద్రంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ధమయంతి మాట్లాడుతూ నులిపురుగుల మందులు వాడడం వలన పిల్లలకు శారీరక ఎదుగుదలతో పాటు చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ ప్రదీప్, హబ్ వెంకటమ్మ, అంగన్వాడి టీచర్ సంధ్య, ఆశ వర్కర్ బాలమణి, తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రతి పిల్లవాడికి నులి పురుగు మాత్రలు మింగించాలని జెడ్పిటిసి మంద భార్గవి సూచించారు గురువారం జాతీయ నులిపురుగు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో నులిపురుగుల కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ బాల బాలికలు నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమాని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణకుమారి మాట్లాడుతూ 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు మాత్రలు వేయడం జరుగుతుందని తెలిపారు కావున ప్రతి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ డాక్టర్ క్లైవిన్ మార్క్ సిహెచ్ఓ సిద్ధ గౌడ్ హెచ్ ఎస్ సుచిత్ర కౌసల్య వెంకటమ్మ హెచ్ ఎ ఆశ కార్యకర్తలు అంగన్వాడి లు పాల్గొన్నారు.

### నులిపురుగుల నిర్మూలనకు ప్రభుత్వం కృషి – ఎంఈఓ లక్ష్మణ్ నాయక్

**పానగల్, మేజర్ న్యూస్ :** పిల్లల్లో నులిపురుగు నివారణ కోసం ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. గురువారం జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని కేతేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఆల్బెండజోల్ టాబ్లెట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1–19 ఏళ్లలోపు చిన్నారులకు యువకులలో నులి పురుగు నివారణ కోసం తప్పనిసరిగా మాత్రలు వాడాలన్నారు, నులిపురుగు ద్వారా వచ్చే ఇబ్బందులు వాటి పరిష్కారం పై మండల కమ్యూనిటీ హెల్త్ అధికారి రామయ్య విద్యార్థులకు వివరించారు, అనంతరం పాఠశాల కు చెందిన విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలను వేశారు, కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, హెల్త్‌అసిస్టెంట్స్ రామచందర్, శ్రీలక్ష్మి ఆశ కార్యకర్తలు, కవిత, చినమ్మ, సంధ్య, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణ మేజర్ న్యూస్ :** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని ఖాన్ దొడ్డి ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుంచి 5 వ తరగతి బాలబాలికలకు నులిపురుగుల ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డీ. శేఖర్, ఉపాధ్యాయులు శివరాజ్, రాఘవేంద్ర, ఆశ కార్యకర్త భీమమ్మ, ఎస్ఎంసి మాజీ చైర్మన్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

### ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ మేజర్ న్యూస్ :** జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను అందించారు . కార్యక్రమంలో ఎంఈవో వెంకటయ్య, జీహెచ్ యం అనిల్ గౌడ్, స్థానిక నేతలు గణేశ్ కుమార్, ఎ.రవి కుమార్, కావలి రాజేందర్, వైద్యులు డా. తిరుపతి, సిబ్బంది శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పెట్టుబడి సహాయం వెంటనే అందించాలి : మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులకు రోజుకో మాట మాట్లాడకుండా వర్షాకాలం వచ్చింది కాబట్టి రైతులకు పెట్టుబడి సహాయం వెంటనే చెల్లించాలని కోతలాబాద్ మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వము గ్రామ గ్రామాలలో గృహ జ్యోతి పథకం అని చెప్పి50 శాతం మంది కూడా గృహ జ్యోతి పథకం వర్తించలేదని ఆయన ఆరోపించారు. ఎన్నికల కోడ్ పోయినా కూడా ఇంతవరకు గ్రామాలలో గృహ జ్యోతి పథకము ఆ ములు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రభుత్వం రైతులకు భరోసా ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. అంతకుముందు కోయిల్ కొండా నుంచి కొత్త లా బాదుకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి చరవాణిలో సమాచారం ఇచ్చి కోతలబాద్ ,కోయిలకొండకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగిందని తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించినందుకు మాజీ ఎంపీటీసీ కృతజ్ఞతలు తెలిపారు.

## నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీను రద్దు చేయాలి

### -విద్యార్థి సంగఘాల డిమాండ్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా విడుదలైన నీట్ ఫలితాల అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలంటు, నీటిరీ ఎగ్జామ్ మళ్లీ నిర్వహించాలని, ఎన్టీయే సంస్థను రద్దు చేయాలంటూ, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో శనివారం విద్యార్థులతో మార్చ్ నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు, ఎన్ఎస్యుఐ, ఏఐఎస్ఎఫ్, విద్యార్థి సంఘాలు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్పందించి 24 లక్షల మంది రాసిన నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలంటూ నీట్ లీకేజీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.విద్యార్థులు మరియు కళాశాల యజమానియంస్పందించివిద్యార్థులు మార్చి విజయవంతం చేయాలని కోరారు. ఈమార్చ్‌లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్, ప్రశాంత్, ఉపాధ్యక్షులు నందు, శ్రీనాథ్, టౌన్ అధ్యక్షులు సాయి తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన డి.ఎస్.పి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా నూతన కలెక్టర్ శిక్తా పట్నాయక్ గురువారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో నారాయణపేట డీఎస్పీ యన్ లింగయ్య మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## చెంచు మహిళపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

### - చెంచులోకం రాష్ట్ర అధ్యక్షులు కాట్రాజు శ్రీనివాసులు



**లింగాల,మేజర్ న్యూస్ :** చెంచు మహిళపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని చెంచు లోకం రాష్ట్ర అధ్యక్షుడు కాట్రాజు శ్రీనివాసులు అన్నారు. గురువారం లింగాల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ మండలం మొలచింతపల్లి గ్రామానికి చెందిన చెంచు మహిళ ఈశ్వరమ్మ పై అదే గ్రామానికీ చెందిన కొందరు దాడి చేసి వారం రోజులు ఆ విషయాన్ని బయటికి రాకుండా చేయడం బాధాకరమన్నారు. దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చెంచులోకం మండల అధ్యక్షులు మహేష్, వీటిడిఏ నాయకులు మోగుతాలు, ఈశ్వర్, సత్యేశ్వరం, సిడిసి అధ్యక్షులు సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా అల్బెండజోల్ మాత్రలను చిన్నారులకు,విద్యార్థులకు మింగించాలని జిల్లా అధికారులకు జెడ్పి చైర్ పర్సన్ సరిత సూచించారు. గద్వాల పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన జాతీయ నులి పురుగుల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా జెడ్పి చైర్ పర్సన్ సరిత హాజరై విద్యార్థులకు నులి పురుగుల అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో 1 నుంచి 19 ఏళ్ల లోపు విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు మింగించాలన్నారు. ఇంటి దగ్గర ఉన్న చిన్నారుల,బాలలను గుర్తించి,అంగన్‌వాడీ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో విద్యార్థులకు మాత్రలు అందించాలని సరిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, గట్టు సత్యనారాయణ,ఎల్లప్ప,పులిపాటి వెంకటేష్, నాగేంద్ర యాదవ్,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, కొటేష్, కౌన్సిలర్లు టి.శ్రీనివాసులు, పూడూర్ కృష్ణ,పద్మ వెంకటేశ్వర రెడ్డి,మనోజ్,జమ్మిచేడు రాము,కొత్త గణేష్, జిల్లా వైద్య అధికారిని డాక్టర్ శశికళ, మధుసూదన్ రెడ్డి, రమేష్, శ్యామ్ సుందర్,పాఠశాల హెడ్ మాస్టర్ ఇమ్మనేయల్, అంగన్ వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## గ్రామాలలో ఎక్సైజ్ దాడులు ఏడుగురిపై కేసు నమోదు



**లింగాల,మేజర్ న్యూస్ :** నిషేధిత నాటు సారా క్రయవిక్రయాలు జరిగితే చట్ట ప్రకారంగా చర్యలు తప్పవని గురువారం మండలంలోని పలు గ్రామాలలో అసిస్టెంట్ ఎక్స్చేంజ్ సూపరింటెంట్ నాగర్కర్నూల్ సుధాకర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించినట్లు తెలకపల్లి ఎక్సైజ్ ఎస్సై జనార్ధన్ తెలిపారు. రాయవరం, దారారం, పద్మానపల్లి, చెన్నంపల్లి, అప్పాయపల్లి గ్రామాల్లో దాడులు నిర్వహించగా 40 లీటర్ల నాటుసారా, 1700 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. ఏడుగురిపై కేసు నమోదు చేసి తాహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో మహబూబ్ నగర్ ఎన్ఫోర్స్ మెంట్ టీం, నాగర్ కర్నూల్ డిస్టిక్ టాస్క్ ఫోర్స్ టీం, కొల్లాపూర్ ఎక్సైజ్ స్టేషన్, నాగర్ కర్నూల్ ఎక్సైజ్ స్టేషన్, తెలకపల్లి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. నాటు సారా, గుడుంబాను అమ్మినా, రవాణా చేసినా చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు న్యాయం చేయాలి: కెవిపిఎస్



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు ఆర్థిక సహాయం అందించాలని, కులాంతరవాలు చేసుకున్న వారికి ఆర్థిక సహాయం ఇవ్వాలని, కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి కెవిపిఎస్ జజిల్లా అధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు మాట్లాడుతూ, 2022 సంవత్సరం నుంచి, హత్యలు, దాడులు, అత్యాచారాలకు గురైన ఎస్సీ ఎస్టీ బాధితులకు నేటి వరకు ఆర్థిక సహాయం అందలేదన్నారు. చట్ట ప్రకారము ఎస్సీ ఎస్టీ కేసు అయిన తర్వాత బాధిత కుటుంబానికి 45 రోజులు ఆర్థిక సాయం అందించాల్సి ఉన్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు ఆర్థిక సహాయం చేయకపోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు లక్ష్మీదేవి, జిల్లా నాయకులు రాములు ఉపాధ్యక్షులు డి వెంకట్ రాములు, కనగల బాలరాజు పాల్గొన్నారు.

## కౌకుంట్లలో శ్రీలక్ష్మి గోశాల పూజా కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్ పర్సన్



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ గోశాల లో పాల్గొన్న జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి .ఈ సందర్భంగా పూజా అనంతరం జడ్పీ చైర్ పర్సన్ ను శాలువాతో ఘనంగా సన్మానించిన గోమాత నిర్వాహకులు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర జెడ్పిటిసి అన్నపూర్ణ, శివానందా చారి తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కోటి లింగేశ్వర స్వామి కి పుష్పాభిషేకం





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజీ దగ్గర సుప్రసిద్ధమైన శైవక్షేత్రం కోటి లింగేశ్వర దత్త దేవస్థానంలో గురు వారం బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు స్వామి వారికి పుష్పాభి షేకం, బిల్వాభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై పుష్పా, బిల్వాభిషేకంలో పాల్గొని స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు భక్తులతో ప్రత్యేకపూజాకార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు.

## జిల్లా న్యాయమూర్తి ని కలిసిన జిల్లా కలెక్టర్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఇటీవలే నాగర్ కర్నూల్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బదావత్ సంతోష్ గురువారం ఉదయం నాగర్ కర్నూల్ జిల్లా కోర్టులోని ప్రధానా న్యాయమూర్తి చాంబర్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు.

## భగీరథ నీటి సరఫరాపై సర్వే



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా గురు వారం అన్ని గ్రామాలలో ముమ్మరంగా మిషన్ భగీరథ నీటి సరఫరా పై ఎంపీడీవో జానయ్య అధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. భగీరథ నీళ్ళ పై ప్రతి కుటుంబంలో,నల్లా కనెక్షన్లు, ఎదుర్కొంటున్న సమస్యలు ,నీటి సరఫరా భగీరథ త్రాగునీళ్ళా.! బోరు బావి నీళ్లా! అనేక అంశాల పై ప్రజలను అడిగి తెలుసుకుని ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో సేకరించిన వివరాలు నమోదు చేస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలోని వార్డు నెంబర్ 37 (సద్దలగుండు) కు చెందిన ఫర్వానా బేగం హైదారాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఆమెకు చికిత్స నిమిత్తం 1,30,000 రూపాయల ఎల్ఓసి కాపిని ఫర్వాన బేగం భర్త షేక్ అబీబ్ కు గురువారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, షేక్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పర్దిపూర్ గ్రామానికి చెందిన ఎస్ మేఘన. హైదరాబాదు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మేఘన కు ప్రభుత్వం నుంచి అందించే ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా రూ. 1. 25. 000 రూపాయల ఎల్. ఓ.సి కాపీని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అందజేశారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లమర్రి .నరేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు వెంకటేష్. శివకుమార్. రామేశ్వర్ రెడ్డి. ఆనంద్. వెంకటన్న తదితరులు పాల్గొన్నారు

## నులిపురుగులను నివారిద్దాం

### - జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్:** పరిశుభ్రతను పాటిస్తూ నులిపురుగులను నివారిద్దామని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రాజాపూర్ మండల కేంద్రం సమీపంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల దినోత్సవానికి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన పిల్లల కోసం 1 నుంచి 19 ఏండ్ల వయస్సు గల పిల్లలు నులిపురుగుల మాత్రలను తప్పకుండా వేసుకోవాలన్నారు. నులి పురుగుల బారిన పడిన పిల్లలు పోషకాహార లోపం, రక్తహీనతలతో బాధపడుతుంటా రన్నారు. నులి పురుగులను నివారించకపోతే శారీరక, మానసిక అభివృద్ధి మందగిస్తుందన్నారు. అనంతరం పాఠశాలలో గల సమస్యలను పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన్ రావు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెంచు మహిళపై పాశవిక దాడి ఘటనపై మంత్రి జూపల్లి సీరియస్

### - నిందితులను కఠినంగా శిక్షిస్తామన్న మంత్రి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం మొలచింతల పల్లి గ్రామంలో చెంచు మహిళపై జరిగిన అమానవీయ ఘటనపై ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ? స్పందించారు. పాశవిక దాడిని ఖండించి, విచారం వ్యక్తం చేశారు. బాధిత మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇలాంటి పాశవిక దాడులకు ఎవరూ పాల్పడిన ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ కు ఫోన్ చేసి.. కేసు దర్యాప్తు పురోగతిపై మంత్రి ఆరా తీశారు. ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్పీ. మంత్రికి వివరించారు. అమానుషంగా ప్రవర్తించిన నిందితులపై వెంటనే సమగ్ర దర్యాప్తు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా అంగన్వాడీ కేంద్రాలు

### - అంగన్వాడీ టీచర్లకు రివైజ్డ్ ప్రీ స్కూల్ కరికులం ఫర్ ప్రీ ప్రైమరీ స్కూల్ పై శిక్షణ





**లింగాల, మేజర్ న్యూస్:** చిన్నారుల ప్రాథమిక విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాల ను ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మారుస్తున్నదని ఐసీడీఎస్ బల్మూర్ ప్రాజెక్టు సిడిపిఓ లక్ష్మి తెలిపారు. గురువారం లింగాలలోని రైతు వేదిక యందు అంగన్వాడీ టీచర్లకు రివైజ్డ్ ప్రీ స్కూల్ కరికులం ఫర్ ప్రీ ప్రైమరీ స్కూల్ పై మూడు రోజుల శిక్షణ శిబిరం రెండవ రోజు లింగాల మండలంలోని అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా అంగన్వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్ గా తీర్చిదిద్దడానికి అంగన్వాడీ టీచర్లకు 19 నుంచి 21 వరకు మూడు రోజులపాటు శిక్షణ ఇస్తున్నట్లు జరుగుతుందని తెలిపారు. శిక్షణ పొందిన టీచర్లకు ప్రీ ప్రైమరీ కార్యక్రమాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అమ్మ ఒడిలాంటి అంగన్వాడి కేంద్రాలలో మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను చేర్చుకొని ప్రీ ప్రైమరీ కింద ఆటపాటలతో విద్యను అందించనున్నట్లు వెల్లడించారు. పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా అనువైన పద్ధతిలో ప్రియదర్శని ప్రీస్కూల్ రూపొందించిన ప్రణాళికను అంశాలపై అవగాహన పెంచుకొని అమలు చేయాలని సూచించారు. పిల్లల శారీరక ఎదుగుదలకు, మానసిక వికాసానికి దోహదపడే విధంగా ఆటపాటల ద్వారా విద్యాబోధన చేయాలని సూచించారు. అనంతరం ప్రియదర్శిని పూర్వ ప్రాథమిక వాచకం-1, పూర్వ ప్రాథమిక విద్య కరదీపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు అమృతమ్మ, భారతి, విజయలక్ష్మి ,నిర్మల, గిరిజ, అభియాన్ బీసీ పార్వతి పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నర్వ మేజర్‌న్యూస్:** నర్వ మండల కేంద్రంలో గురువారం రోజు డాక్టర్ వివేక్ సాగర్ పల్లె పోగు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితవైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించడం జరిగింది. వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య సేవలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ వివేక్ సాగర్ పల్లె పోగు గ్యాస్ట్రో మరియు లివర్, పేగుల ప్రత్యేక వైద్యులు గారి వైద్య బృందాన్ని ఎమ్మెల్యే అభినందించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఉచిత వైద్య సేవలు అందించాలని వైద్య బృందాన్ని కోరారు. స్పందించిన వైద్యులు తప్పనిసరిగా నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఉచిత వైద్య క్యాంపులు నిర్వహించి మాకు సాధ్యమైనంతవరకు ఉచిత వైద్యం మందులు అందిస్తామని తెలిపారు. వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం డాక్టర్ వివేక్ సాగర్ పల్లె పోగు వారిని ఎమ్మెల్యే శాలతో సన్మానించడం జరిగింది. వైద్య శిబిరంలో దాదాపు 250 మంది వరకు కడుపు లోపల అవయవాల గురించి వైద్య పరీక్షలు చేసుకున్నారు, అవసరమైన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం కొరకు మహబూబ్నగర్ కు తరలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీవీఎస్ చెన్నయ్య సాగర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శరణప్ప, కృష్ణారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, వివేకవర్ధన్ రెడ్డి, బీసం రవికుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, అయ్యప్ప రెడ్డి, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు అడ్వకేట్ నిరాజ్, కోట్ల శ్రీనివాసులు, అరవింద్ రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, రాములు గౌడ్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా వ్యాపారం అరికట్టాలి

### -ఎమ్ ఈ ఓ నిర్లక్ష్య వైఖరి మానుకోవాలి - సతీష్ ఎబివిపి జిల్లా కన్వీనర్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో గురువారం పాలమూరు జిల్లా కేంద్రంలో మహబూబ్ నగర్ గ్రామర్ స్కూల్లో అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు పాఠ్యపుస్తకాలను విక్రయిస్తు, విద్యార్థుల తల్లి తండ్రుల కష్టార్జితాన్ని నిలువు దోపిడి చేస్తున్నారని ఎ బివిపి నాయకులు మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న మహబూబ్నగర్ గ్రామర్ స్కూల్ ముందు ఏబీవీపీ నాయకులు ధర్నా నిర్వహించి డి ఈ ఓ కు పాఠ్యపుస్తకాల విక్రయాల గురించి పిర్యాదు చేస్తే డీఈఓ స్పందించి ఎం ఈ ఓ జయశ్రీ పంపించారన్నారు. మహబూబ్నగర్ గ్రామర్ స్కూల్ దగ్గరకు వచ్చిన మొదట పాఠ్యపుస్తకాలు అమ్మడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం అని చెప్పి పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న గదిని సీజ్ చేసి పాఠశాల పై చర్యలు తీసుకుంటామని చెప్పిన ఎం ఈ ఓ వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోకుండా అక్కడి నుండి సమాధానం చెప్పకుండా వెళ్లిపోవడాన్ని ఏబివిపి తీవ్రంగా ఖండిస్తున్నాం అని జిల్లా కన్వీనర్ సతీష్ అన్నారు. ఎవరి ఒత్తిడి కి తలొగ్గి ఎం ఈ ఓ చర్యలు తీసుకోకుండా వెళ్లారని ప్రశ్నించారు. అంతే కాకుండా జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు అధికంగా ఫీజ్ లు వసూలు చేస్తున్నాయని ప్రైవేట్ పాఠశాలల్లో 25%సీట్లను పేద విద్యార్థులకు కేటాయించి నాణ్యమైన విద్య అందించాలని డిమాండ్ చేశారు .లేదంటే ఎబివిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ, అరవింద్, అరుణ్, వరుణ్, కార్తీక్, గణేష్ వినోద్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన వాహనాల వేలం ద్వారా అబ్కారీ శాఖకు భారీ ఆదాయం



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అబ్కారీ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన పది వాహనాలను గురువారం అచ్చంపేట పట్టణంలోని అబ్కారీ స్టేషన్ ఆవరణలో ఉన్నతాధికారుల సమక్షంలో భహిరంగ వేలం నిర్వహించడం జరిగిందని ఈ వేలాని డిపిఇఒ గాయత్రి.ఎక్సైజ్ సిఐ కృష్ణ. ఎస్ఐ . సతీష్ కుమార్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు ఆసక్తి కలిగిన వారు ముందుగా టూ వీలర్ వాహనాలకు ఐదువేలు. త్రీ వీలర్. ఫోర్ వీలర్ వాహనాలకు ఇరవై వేల రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించి వేలంలో పాల్గొనడం జరిగింది మొత్తం పది వాహనాలకు ప్రభుత్వం నిర్ణయించిన దర 322500 రూపాయలకు గాను ఆక్షన్ ద్వారా 626580 రూపాయల ఆదాయం అబ్కారీ శాఖకు రావడం జరిగింది ఈసారి వేలంలో 94 శాతం అధికంగా లాభం వచ్చినట్లు అధికారులు తెలిపారు వేలంలో పాల్గొని వాహనం రానివారికి వారు చెల్లించిన రుసుము తిరిగి చెల్లించడం జరిగింది కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9948271112,

7702532903